ఫిబ్రవరి 24, 2004

## కరెంటు ఎకౌంటు లావాదేవీలు ఇకపై మరింత సరళతరం

కరెంటు ఖాతాలోని వ్యవహారాల్ని మరింత సులభతరం, సరళీకృతం చేసే లక్ష్యంతో భారతీయ రిజర్వు బ్యాంకు 'ఫారిన్ ఎక్చేంజ్ మేనేజ్‌మెంటు చట్టం (కరెంటు ఎకౌంటు లావాదేవీలు) రూల్స్ 2000 ననుసరించి అధీకృత డీలరు బ్యాంకులకు ఈ కింది తరహా చెల్లింపులు జరపడానికి అనుమతించాలని నిర్ణయించింది.

- మల్ల యోధులు, నృత్య కళాకారులు, వినోదాన్ని పంచే కళాకారులు చేసే చెల్లింపులు
- విదేశాల్లోని నివేశన స్థలం అమ్మకంపై (25000 యుఎస్ డాలర్ల వరకూ) అక్కడి ఏజెంట్లకు చెల్లించే కమీషన్ లేదా ఆ వ్యవహారంలో దేశంలోకి వచ్చే నిధుల్లో 5 శాతం కాని, ఏది ఎక్కువైతే అది -
- విదేశాల్లోని భారతీయ కంపెనీలకు ఇచ్చే స్వల్ప వ్యవధి ఋణాలు
- ఎగుమతులపై వచ్చే ఆదాయం 100 లక్షల రూపాయలలోపు ఉన్నప్పుడు విదేశీ టెలివిజన్లలో ఇచ్చే వ్యాపార ప్రకటనల కోసం చెల్లించే చెల్లింపులు

- రిజర్వు బ్యాంకు వద్ద నమోదు కాని ఒప్పందాలపై చెల్లించే రాయల్టీలు, ఏక మొత్తంలో చెల్లించే చెల్లింపులు వంటి లావాదేవీలు. అయితే, ఈ చెల్లింపులు ఫెమా చట్టం (కరెంటు ఎకౌంటు లావాదేవీలు) రూల్స్ 2000, షెడ్యూలు 2 కింద రూపొందించిన విధి విధానాలకు అనుగుణంగా ఉంటేనే, వీటిని అనుమతిస్తారు.
- ట్రేడ్ మార్కుల అమ్మకపు హక్కులు, వినియోగంపై చేసే చెల్లింపులు మొదలైనవి.

అయితే ట్రేడ్ మార్కు, అమ్మకపు హక్కులు కొనుగోళ్ళకు ఇంతకు ముందులాగే భారతీయ రిజర్వు బ్యాంకు ముందస్తు అనుమతి తప్పనిసరి.

పైన పేర్కొన్న చెల్లింపులకు ఇదివరలో రిజర్వు బ్యాంకు నుండి ముందస్తు అనుమతి తీసుకోవలసి వచ్చేది. విదేశీ భీమా కంపెనీల నుండి వ్యక్తిగత ఆరోగ్య భీమా కోసం చేసే చెల్లింపులకు భారత ప్రభుత్వ అనుమతి ఇకపై అవసరం లేదు. అధీకృత డీలర్లకు ఆచరణాత్మక మార్గదర్శక సూత్రాలు త్వరలో జారీ చేయబడతాయి.

**వి. సదానందం**
మేనేజర్

పత్రికా ప్రకటన : 2003 - 2004/1019